ప్రతిఒక్కరికీ శారీరక వ్యాయామం తప్పనిసరి

సైబరాబాద్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డ్యూటీ మీట్‌ను ప్రారంభించిన సీపీ అవినాష్ మహంతి

సిటీబ్యూరో, జనవరి 21 (నమస్తే తెలంగాణ): విధి నిర్వహణ, రోజు వారీగా ఎదరయ్యే ఒత్తిళ్లను తగ్గించుకోవడానికి ప్రతిఒక్కరికీ దైనందిన జీవితంలో శారీరక వ్యాయమం తప్పనిసరిగా ఉండాలని, అందులో పోలీసులకు ఇది మరింత కీలకమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. సైబరాబాద్ పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ అండ్ డ్యూటీ మీట్-2025ను మంగళవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఆటల పోటీలు స్నేహాభావాన్ని పెంపొందించడం, ఐక్యతను చాటుతాయని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొవాలని, ఈ డ్యూటీమీట్ పాల్గొంటున్న వారికి అభినందనలు తెలిపారు, సీనియర్ పోలీస్ అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవీస్, అన్ని జోన్ల డీసీపీలు పాల్గొన్నారు.

కారును వెనుక నుంచి ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

ప్రమాదంలో దెబ్బ తిన్నకారు.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

రోడ్డు ప్రమాదంలో దెబ్బ తిన్న కారు

శంషాబాద్ రూరల్, జనవరి 21: ముందుగా వెళ్తున్న కారును వెనుక నుంచి వచ్చిన సీఎంఆర్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న సంఘటన మంగళవారం శంషాబాద్‌రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిలో మండలంలోని తొండుపల్లి వద్ద ముందుగా వెళ్తున్న కారును వెనుక నుంచి సీఎంఆర్ ట్రావెల్స్ బస్సు నంబర్ బస్సు ఢీకొవడంతో కారుపూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. కారు డ్రైవర్ అభిషేక్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఇదిలా ఉండగా.. కారు డ్రైవర్ అభిషేక్ హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలికి చెందిన దేవరకొండ ప్రవీణ్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఎయిర్‌పోర్టులో దింపి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు వివరించారు. ఈ ప్రమాదంపై ప్రవీణ్‌రెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఒంటిపై పెట్రోల్ పోసుకొని..

కాలిన గాయాలతో చెన్నయ్య

వెంగళరావునగర్, జనవరి 21: హాస్టల్ ముందు ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన ప్రకారం..నాగర్‌కర్నూల్‌కు చెందిన చెన్నయ్య(36) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. రెండేండ్ల క్రితం రామంతాపూర్‌లో నివాసం ఉండేవాడు. ప్రస్తుతం ఎక్కడ నివాసం ఉంటున్నది తెలియరాలేదు. కాగా, మంగళవారం ఉదయం 6.30 గంట్ల సమయంలో ఎస్ఆర్‌నగర్‌లోని లక్ష్మి వేంటేశ్వర బాయిస్ హాస్టల్ ముందు ద్విచక్ర వాహనంపై వచ్చిన చెన్నయ్య ఒక్కసారిగా నీసాతో పెట్రోల్ ఒంటిపై చల్లుకుని నిప్పటించుకున్నాడు. ఈ ఘటన గమనించిన హాస్టల్ సిబ్బంది శ్రీనివాస్, వెంకట్‌లు నీళ్లు చల్లి మంటలకు ఆర్పేశారు. డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుడిని వెంటనే గాంధీ దవాఖానకు తరలించారు. బాధితుడి వద్ద లభించిన ఫోన్ నంబర్ ఆధారంగా పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. చెన్నయ్య తల్లి జానకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చెన్నయ్యకు పెండ్లై ఇద్దరు పిల్లలున్నారు. అయితే భార్య కొంతకాలం కిందట వదిలి వెళ్లిపోయింది. మనస్థాపంతోనే ఆత్మహత్యయత్నానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తెలుస్తాయని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

హైదరాబాద్ నుంచే బీదర్ దోపిడీ స్కెచ్

- ఎంజీబీఎస్‌లో బైక్ స్వాధీనం
- అఫ్జల్‌గంజ్ పరిసరాలలోని సీసీ కెమెరాల విశ్లేషణ
- మహారాష్ట్రలోకి ఎంట్రీ అయిన దోపిడీ దొంగలు

సిటీబ్యూరో, జనవరి 21(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ఉండి బీదర్‌లో ఏటీఎం దోపిడీకి దొంగలు స్కెచ్ వేసినట్లు పోలీసులకు కొన్ని ఆధారాలు లభించాయి. పోలీసుల గాలింపు ముమ్మరం కావడంతో దోపిడీ దొంగలు రాష్ట్రాన్ని దాటి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. కాగా, హైదరాబాద్‌లో కాల్పులు జరిపిన దోపిడీ దొంగలు బీదర్‌లో దోపిడీకి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని మంగళవారం మహాత్మా గాంధీ బస్‌స్టేషన్‌లోని పార్కింగ్ ఏరియా నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బీదర్‌లో దోపిడీకి ఉపయోగించిన బైక్ నంబర్ ఏపీకి సంబంధించింది కావడంతో హైదరాబాద్‌తో లింక్ ఉండే అవకాశాలున్నాయని పోలీసులు భావిస్తూ వచ్చారు. బీదర్‌లో దోపిడీ చేసి హైదరాబాద్‌కు చేరుకున్న దొంగలు అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. కాల్పుల అనంతరం ఎటు వెళ్లారు అనే కోణంలో విశ్లేషించడంతో అఫ్జల్‌గంజ్ నుంచి సికింద్రాబాద్‌కు, సికింద్రాబాద్ నుంచి గజ్వేల్‌కు వెళ్లాలనే ప్లాన్‌లో ఆటో ఎక్కి మార్గమధ్యలో తిరుమలగిరిలోనే దిగిపోయినట్లు గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను పోలీసులు పట్టుకొని విచారిస్తే తాము గజ్వేల్ వెళ్తున్నట్లు పోలీసులకు తెలిసిపోతుందనే ఉద్దేశంతో తమ రూట్‌ను దోపిడీ దొంగలు మార్చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే దుండగులు ఆది లాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి మహారాష్ట్రలోకి వెళ్లిపోయి ఉంటారని, ఆ దిశగా కొన్ని ఆధారాలు పోలీసులు సేకరించారు. ఇదిలా ఉండగా అసలు అఫ్జల్‌గంజ్‌కు దుండగులు ఎలా వచ్చారనే విషయంపై నగరంలోని వివిధ రూట్లలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించారు. దీంతో ఎంజీబీఎస్ నుంచి అఫ్జల్‌గంజ్ వరకు ఆటోలో వచ్చినట్లు సీసీ కెమెరాలలో పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఎంజీబీఎస్ లోపల, బయటి పరిసరాలలో సీసీ కెమెరాలను పరిశీలించడంతో పార్కింగ్ ఏరియాలో ఒక బైక్‌ను గుర్తించారు. అదే బైక్‌ను దుండగులు బీదర్‌లో దోపిడీకి ఉపయోగించినట్లు భావిస్తున్నారు. ఈ మేరకు ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. రోజురోజుకు ట్విస్ట్‌లిస్తున్న ఈ బీదర్ దోపిడీ గ్యాంగ్ మహారాష్ట్రనే ప్రస్తుతం సమయంలో సేఫ్ జోన్‌గా భావించి ఉండే అవకాశాలున్నాయని, దీంతోనే అక్కడకు వెళ్లి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాల యంలో మంగళ వారం సినీనటుడు నాగచైతన్య తన డ్రైవింగ్ లైసెన్స్‌ను జేటీసీ రమేశ్ ఆధ్వర్యంలో రెన్యు వల్ చేసుకున్నారు.
- సిటీబ్యూరో, జనవరి 21(నమస్తే తెలంగాణ)

యువకుడిని బెదిరించి నగదు దోపిడీ

నలుగురిపై కేసు నమోదు

సైదాబాద్, జనవరి 21:స్నేహితులను కలిసి వెళ్తున్న యువకులను బెదిరించి వారి వద్ద నుంచి బలవంతంగా రూ.1,500 నగదు, సెల్‌ఫోన్లను గుర్తు తెలియని యువకులు దోచుకున్న సంఘటన సోమవారం రాత్రి సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం... నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని తుంగపాడ్ గ్రామానికి చెందిన టైల్స్ వర్కర్ పుల్కారం నరేశ్ తన స్నేహితుడు మణికంఠతో కలిసి సోమవారం సైదాబాద్‌కు వచ్చాడు. మరో స్నేహితుడు మహేశ్‌తో కలిసి ముగ్గురు పిసల్‌బండలోని కరీం అనే మిత్రుడి పెండ్లికి హాజరయ్యారు. ముగ్గురు కలిసి అక్కడి నుంచి సైదాబాద్ అంబేద్కర్ చౌరస్తాలోని జ్యూస్ సెంటర్ దగ్గర ఉండే అయేషా అనే స్నేహితురాలిని కలిసేందుకు వచ్చారు. ఆమెను కలిసిన తర్వాత నరేశ్ తన స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తుండగా.. రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చిన గుర్తు తెలియని నలుగురు యువకులు ఇక్కడికి ఎందుకు వచ్చారంటూ ప్రశ్నిస్తూ దుర్భాషలాడుతూ.. వారిపై దాడికి పాల్పడటంతో మణికంఠ, రాజేశ్ అక్కడి నుంచి తమ వాహనంపై వెళ్లిపోయారు. ఒంటరిగా మిగిలిన నరేశ్‌ను గుర్తు తెలియని యువకులు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కొట్టడమే కాకుండా అతడి వద్ద ఉన్న రూ.1,500, పర్సు, సెల్‌ఫోన్ గుంజుకున్నారు. మణికంఠకు ఫోన్‌చేసి తమకు మరిన్ని డబ్బులు ఇస్తేనే నీ స్నేహితుడు నరేశ్‌ను వదిలి పెడుతామని బెదిరించగా, తన వద్ద డబ్బులు లేవనడంతో అతడిని వదిలిపెట్టారు. భయభ్రాంతులకు గురైన నరేశ్ సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

ఆదివాసీల చెరలో నుంచి విడిపించిన పోలీసులు

మహారాష్ట్ర పోలీసుల అదుపులో ఉన్న బాలకృష్ణారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 21: మహారాష్ట్రలోని ఓ అడవీ ప్రాంతంలో ఆదివాసుల చేతిలో చిక్కిన ఓ వ్యక్తిని కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి విడిపించారు. పోలీసులు తెలిపిన ప్రకారం... ఆల్విన్‌కాలనీ శంశీగూడకు చెందిన పాపగారి బాలకృష్ణారెడ్డి తన స్నేహితుడిని కలవడానికి మహారాష్ట్రలోని జలగావ్ జిల్లా ముక్తాయినాథ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అడవీ ప్రాంతానికి వెళ్లాడు. అడవిలో ఆదివాసులు బాలకృష్ణారెడ్డిని బంధించి హైదరాబాద్‌లో నివసించే తన కొడుకు లికిత్‌రెడ్డి (21)కి సెల్‌ఫోన్‌తో వీడియో కాల్ చేశారు. తన తండ్రిని విడిచి పెట్టాలంటే రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే లికిత్‌రెడ్డి కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులను ఆశ్రయించాడు. స్పందించిన పోలీసులు లొకేషన్ ఆధారంగా.. ముక్తాయినాథ్ పోలీస్‌స్టేషన్‌నకు సమాచారం అందించారు. అక్కడి పోలీసులు స్పందించి ఆదివాసీల అదుపులో ఉన్న బాలకృష్ణారెడ్డిని విడిపించి హైదరాబాద్ నగరానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అపరిచితుల నుంచి బెదిరింపు ఫోన్‌కాల్స్ వస్తే.. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

మెడికల్ షాపుల్లో తనిఖీలు

దుండిగల్, జనవరి 21: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పలు మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్‌లోని మెడికల్ షాపులపై మేడ్చల్ జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ హేమలత తదితరులు పలు మందుల దుకాణాలపై దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. మల్లంపేట్‌లోని కొన్ని మెడికల్ షాపులకు జిల్లా ఔషధ నియంత్రణ కార్యాలయం నుంచి షాపు నిర్వహణకు తీసుకున్న అనుమతుల గడువు ముగిసినప్పటికీ వాటిని రెన్యువల్ చేయించుకోకుండానే దుకాణాలు నడుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఔషధ నీయంత్రణ శాఖ అధికారుల తనిఖీలు ప్రాధాన్యత సంతరించుకున్నది. వాస్తవానికి ప్రతి ఐదేండ్లకు ఒకసారి మందుల షాపుల నిర్వాహకులు రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుంది. మరో వైపు మల్లంపేట్‌తోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన కొందరు పీఎంపీ, ఆర్‌ఎంపీ వైద్యులు సైతం ఎటువంటి అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా మందులను విక్రయిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇందులో కొన్ని 'షెడ్యూల్డ్ హెచ్'డ్రగ్స్ ఉన్నట్లు సమాచారం. ఇదే విషయమై జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి హేమలతను వివరణ కోరగా.. సమాధానం చెప్పేందుకు ఆమె నిరాకరించడం గమనార్హం. అయితే మల్లంపేట్‌లోని కొన్ని మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించినట్లు ఆమె అంగీకరించారు.

110 రామచిలుకలు స్వాధీనం

నిందితుడిని రిమాండ్‌కు తరలించిన అటవీశాఖ అధికారులు

హైదరాబాద్, జనవరి 21 (నమస్తేతెలంగాణ):అక్రమంగా అమ్మకానికి తరలిస్తున్న అరుదైన అలెగ్జాండ్రిన్ రామచిలుకలను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ హైకోర్టు సమీపంలో సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాహన తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో రామచిలుకలను తీసుకువెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపడంతో అందులో 110 అలెగ్జాండ్రిన్ రామచిలుకలు ఉన్నట్లు గుర్తించారు. ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకొని అరణ్య భవన్‌లోని ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. మహ్మద్ ఫారూక్ అనే వ్యక్తి అరుదైన అలెగ్జాండ్రిన్ రామచిలుకలను కొనుగోలు చేసి మరొకచోట అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వైల్డ్‌లైఫ్ చట్టం-1972 ప్రకారం.. రామచిలుకలను వేటాడటం, బంధించడం నేరమని పీసీసీఎఫ్,హెచ్ఓఎఫ్ఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ స్పష్టం చేశారు. ఆ రామచిలుకలను ఒక జత రూ.వెయ్యికి విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితులకు మూడేళ్ల నుంచి 7 ఏండ్లు జైలు శిక్ష ఉంటుందన్నారు. స్వాధీనం చేసుకున్న రామచిలుకలను హైదరాబాద్ నెహ్రూ జూపార్క్‌కు తరలించి సంరక్షించాలని పీసీసీఎఫ్ ఆదేశించారు. నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. పీసీసీఎఫ్ సువర్ణ, ఏపీసీసీఎఫ్(అడ్మిన్) సునీతభగవత్, వైల్డ్‌లైఫ్ ఓఎస్డీ శంకరణ్, రంగారెడ్డి డీఎఫ్ఓ సుధాకర్‌రెడ్డి, ఎఫ్ఆర్‌వో విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కారు అద్దాలు ధ్వంసం..బ్యాగులు చోరీ

బంజారాహిల్స్, జనవరి 21:ఎయిర్‌పోర్ట్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో రెస్టారెంట్‌కు వెళ్లేందుకు కారు పార్క్ చేయగా.. అద్దాలు పగులగొట్టి లగేజీని తస్కరించిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి జిల్లా బాన్స్‌వాడకు చెందిన సయ్యద్ మోసిన్ కతార్‌లోని దోహా నగరంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పని చేస్తుంటాడు. మంగళవారం తెల్లవారుజామున 2గంటల సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన మోసిన్ తన బావ మహ్మద్ ఉబెయిద్, కారు డ్రైవర్ సమీర్ హుస్సేన్‌తో కలిసి టోలీచౌకీలోని సోదరి నివాసానికి బయలుదేరారు. దారిలో ఆకలి వేస్తుండటంతో ఏదైనా తినేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఆదిత్యానగర్ కాలనీ వద్ద కారును రోడ్డు పక్కన పార్క్ చేసి గల్లీలోని రెస్టారెంట్ వద్దకు వెళ్లారు. 15 నిమిషాల తర్వాత ముగ్గురు కారు వద్దకు వచ్చి చూడగా.. కారు వెనుక అద్దాలు పగులగొట్టబడి ఉన్నాయి. కారులో పెట్టిన 5 లగేజీ బ్యాగులను గుర్తుతెలియని వ్యక్తులు తస్కరించినట్లు గుర్తించిన మోసిన్ డయల్ 100కు కాల్ చేశారు. బ్యాగుల్లో పాస్‌పోర్టు, రూ.20వేల నగదు, బంగారం ఉంగరం, కతార్ రెసిడెన్స్ పర్మిట్, డ్రైవింగ్‌లైసెన్స్, ఇతర సర్టిఫికెట్లతోపాటు మూడు సెల్‌ఫోన్లు, ఇతర సామగ్రి చోరీ అయ్యాయని బాధితుడు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ప్రేమ విషయం తెలిసిపోతుందనని..

కాచిగూడ, జనవరి 21: ప్రేమించిన విషయం తల్లిదండ్రులకు తెలుస్తుందని మనస్థాపంతో ఓ ఇంటర్ విద్యార్థిని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. సిద్దిపేట, పెద్దకుడూరుకు చెందిన చంద్రం కుమార్తె దర్పనం భార్గవి(17) విద్యానగర్‌లోని ఆంధ్ర మహిళా సభలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నది. ఇటీవల ఓ అబ్బాయిని ప్రేమిస్తున్నది. ఈ ప్రేమ విషయం తల్లిదండ్రులకు తెలుస్తుందోనని భార్గవి మనస్థాపం చెంది మంగళవారం జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ సమీపంలో ఓ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే సీఐ తెలిపారు.

సిటీలో రేషన్‌కార్డుల జారీకి ఆలస్యం!

ఇంకా ప్రారంభం కాని వార్డు సభలు

సిటీబ్యూరో, జనవరి 21(నమస్తే తెలంగాణ): నగరంలో రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశాలున్నాయి. గ్రామాల్లో ఇప్పటికే గ్రామ కమిటీ సభలు ప్రారంభమయ్యాయి. కాని జీహెచ్ఎంసీ పరిధిలోని వార్డుల్లో ఇంకా సభలు మొదలు కాలేదు. ఈనెల 26వ తేదీ నుంచి రేషన్‌కార్డులను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. అయితే వార్డుల వారీగా జీహెచ్ఎంసీలో ఫిబ్రవరి మొదటి వారం నుంచి సభలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామీణ ప్రాంతాల్లో 26 నుంచి ప్రారంభమైనా, జీహెచ్ఎంసీ పరిధిలో కార్డుల జారీకి మరింత ఆలస్యం జరిగే అవకాశాలున్నాయని తెలిసింది. అయితే ఇక్కడ జీహెచ్ఎంసీ, రెవెన్యూ, సివిల్ సప్లై విభాగాల మధ్య సమన్వయ లోపంతోనే ఆలస్యం జరుగుతుందని చర్చించుకుంటున్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సిటీబ్యూరో, జనవరి 21(నమస్తే తెలంగాణ): అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సచివాలయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక కాగా, అధ్యక్షులుగా కట్ట రమేశ్, ప్రధాన కార్యదర్శిగా అనిత ఎన్నికయ్యారు. వీరిని తెలంగాణ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ అభినందించారు. ఈ సందర్భంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు.

ఢిల్లీ గణతంత్ర వేడుకలకు ఆకర్షణ

అమీర్‌పేట, జనవరి 21:బేగంపేట్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న ఆకర్షణ(13) ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందుకున్నారు. ఈ మేరకు ప్రసారభారతి నుంచి వచ్చిన ఆహ్వానలేఖ ఆమెకు అందింది. ఢిల్లీలో జరిగే వేడుకలకు తెలంగాణ నుంచి మొత్తం 5 మందికి ఆహ్వానాలు అందగా, వారిలో ఆకర్షణ సతీష్ అతి పిన్న వయస్కురాలు. ఢిల్లీలో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఆకర్షణకు వరుసగా ఇది రెండోసారి. తాను సేకరించిన పుస్తకాలతో తెలంగాణ, తమిళనాడుల్లో 18కి పైగా గ్రంథాలయాలను నెలకొల్పిన ఆకర్షణ గురించి ప్రధాని మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాగా, హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగే గణతంత్ర వేడుకల్లో భాగంగా 'ఎట్ హోమ్'కు కూడా ఆకర్షణ ఆహ్వానం అందుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-326945

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-326937

★సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981.
NT-339216

BUSINESS OFFER
★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332.
NT-337722

PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596.
NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రాహింపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598.
NT-337373

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027.
NT-326927

★యాదాద్రి టెంపుల్‌కి సమీపంలో మోత్కూర్ రోడ్, వీమల కొండూరులో రూ. 3,999/-లకే గజం భూమి అమ్మబడును. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. Ph: 7989747927.
NT-327004

PLOT FOR SALE
★Wanted Reg. clear Plot 300 Sq.yards Moinabad, Chevella. Genuine Seller may Contact: USA WhatsApp: 8153429593.
NT-337384

HMDA PLOTS
★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండ్లగూడ గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ।। డె।। స్పాట్ రిజి।। విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899.
NT-337776

PLOTS & LANDS FOR SALE
★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు "ఓపెన్ ప్లాట్లు" మరియు "వ్యవసాయ భూములు" అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940.
NT-337725

LAND FOR SALE
★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716.
NT-337362

WANTED
jobs Apply Now!
★60 సం।।ల వారికి మాత్రమే, రియల్ ఎస్టేట్ రంగంలో భారత దేశంలోనే ప్రథమ స్థానంలో గల కార్పొరేషన్ కంపెనీలో మేనేజర్స్ కావలెను. నెలకు 2 Lkh. G.V.Reddy: 9491337309.
NT-326644

★500 Operators Female Vacancies in MNC Electronic Co. SSC, Sal: 15,000/- Walk in with Xerox SSC Memo, Adhar, 2 Photos & Bank A/c. SKSS # 209, SV Dharmakanta, 1st Floor, Opp: SBI Tukkuguda, Hyd. 7013243006 / 6309276070.
NT-338998

★అనుభవంగల సూపర్‌వైజర్ జీతం: 15 వేలు; లోడింగ్ బాయ్స్: 14 వేలు; అకౌంటెంట్, హెవీ & లైట్ డ్రైవర్లు: 20 వేలు; హౌస్‌కీపింగ్ బాయ్స్: 13 వేలు కావలెను. 9100222333, 8885992363.
NT-327452

CHANGE OF NAME
★I, ADIGALA RAMADEVI, R/o. 2-1-155/1, Nallakunta, Baghlingampally, Hyd-500 044, TS. Changed My Name as NARAM RAMADEVI for all purposes.
NT-327462

CHANGE OF NAME
★I, SRILATHA SHAMREDDY (Old Name), H.No. 1-5-335/1, Surya Nagar Colony, Old Alwal, Alwal Mandal, Medchal-Malkajgiri Dist., Telangana-500 010. Declare that I have Changed My Name after My Marriage as LATHA AINALA (New Name), W/o. Ainala Narsimha Reddy.
NT-339000

★I, RICHARD SANDEEP MICHAEL, S/o. Jonas Richard, R/o. H.No. 18-164/1/A, MES Colony, Venkatapuram, Trimulgherry, Secunderabad, Hyderabad, TS-500 015. I am the holder of Passport bearing No: M1072780 in advertence My Wife Name is mentioned as PRIYA VIJAYA RICHARD instead of V LAKSHMI PRIYA. Changed My Wife Name as V LAKSHMI PRIYA.
NT-327002

★I, PHUKE MANJUSHA, D/o. Kagale Jagannathrao and W/o. Phuke Gopal Rao, R/o. H.No. 1525, Risala Bazar, Bollarum, Secunderabad, Telangana, Pin-500 010. Changed My Name from KAGALE MANJUSHA JAGANNATHRAO to PHUKE MANJUSHA.
NT-327003

LOST
★I, MALLESH DAREPALLY, S/o. D.Chennaiah, H.No. 5-152/3, Chandra Nagar, Chintal, Hyd. I Lost My Original SBI ID Card No. 1239741, Dt: 18/1/25 while travelling from Jeedimetla to Jagathgirigutta. If any find, Call: 7095161223.
NT-327462

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు త